జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 6-6-2024 పేజీలు : 4



# సక్సెస్ ఫుల్ గా గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహించాలి

- నిబంధనలపై అవగాహన ఉండాలి.. - 9 గంటల వరకే పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాలి
- చిన్న తప్పుకు ఆస్కారం ఇవ్వద్దు.. - పకడ్బందీ చర్యలు తీసుకోవాలి
- జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలి.. - మొబైల్ తో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**జమ్మికుంట, జూన్5(ప్రజాజ్యోతి):** ఈనెల 9న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను అధికారులు సక్సెస్ ఫుల్ గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. అభ్యర్థుల భవిష్యత్తు దృష్ట్యా చిన్న తప్పుకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తగా వ్యవహరిం చాలని పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ లోని మహిళా డిగ్రీ కళాశాలలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లు, అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూపరిండెంట్లు అబ్జర్వర్లు టీజీపీఎస్సీ నిబంధన లను క్షుణ్ణంగా తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఆ మేరకు జాగ్రత్తగా గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహిం చాలని సూచించారు. ఈ నెల 9న ఉదయం 9 గంటల వరకే పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాలని పేర్కొన్నారు. బయోమెట్రిక్ హాజరు విధానం ఉంటుందని తెలిపారు. 10 గంటలకు పరీక్ష కేంద్రాల గేట్లు...

మిగతా 4లో...

# భూమి కబ్జా చేసిన వ్యక్తి పై 420 కేసు నమోదు

**జమ్మికుంట,జూన్5( ప్రజాజ్యోతి):**
జమ్మికుంట కి చెందిన పిట్టల బిక్షపతి తండ్రి లింగయ్య 2008 లో యెబూసి వెంకటేష్ దగ్గర నుండి సర్వే నెంబర్ 447/బి లో 10 గుంటల భూమి 2008లో కొనుగోలు చేసి వ్యవసాయం చేసుకుంటూ ఉండగా 2018లో తన భూమిని ఆబాది జమ్మికుంట కి చెందిన బోల్ల సదానందం జమ్మికుంట మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ 2018 లో నకిలీ పత్రాలు సృష్టించి తప్పుడు పట్టా పొంది భూమిని కబ్జా చేశాడని దీని విషయం లో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టగా పట్టా పాస్ బుక్ లో తప్పు జరిగిందని ఒప్పుకొని తిరిగి బదిలీ చేస్తానని స్లాట్ బుక్ చేసి 30ఏప్రిల్ 2024 రోజున భూమి పట్టా చేస్తానని పెద్దమనుషుల సమక్షంలో చెప్పి ఇప్పుడు గత నెల రోజులుగా రేపు మాపు అని సమాధానం చెప్పకుంట దాటి వేస్తున్నాడు అని పోలీస్



స్టేషన్ లో పిట్టల బిక్షపతి ఇచ్చిన దరఖాస్తు మేరకు బోల్ల సదానందం పై 420 కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ వరంగంటి రవి ప్రకటన లో తెలిపారు..

# పాడి ఫ్యాన్స్ వర్సెస్ వొడితల ఫ్యాన్స్ 'ఢీ'

- పార్లమెంటు ఎన్నికల ఓట్లతో రగడ
- సోషల్ మీడియాలో వేదికగా వార్
- ఒకరిపై ఒకరు వైరల్ చేస్తున్న పోస్టులు
- హుజురాబాద్ లో ఎక్కడ చూసినా ఇదే చర్చ

**జమ్మికుంట, జూన్5( ప్రజాజ్యోతి):**
కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల ఫలితాలు మంగళవారం విడుదల కాగా కరీంనగర్ ఎంపీ గా భారీ మెజార్టీతో బండి సంజయ్ గత రికార్డులను బ్రేక్ చేసి గెలిచారు... పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ద్వితీయ స్థానంలో నిలువగా బిఆర్ఎస్ తృతీయ స్థానంలో నిలిచింది.. దీనిని పక్కనపెట్టి హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ సోషల్ మీడియా వేదికగా పోస్టులు వైరల్ చేస్తూ రగడ కు తెర లేపారు..పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీ ఇన్చార్జిల స్వగ్రామాల్లో పోలైన ఓట్లపై సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ ఒకరి పై ఒకరు విమర్శలు చేస్తూ మనోభావాలు దెబ్బ తినే విధంగా పోస్టులు షేర్ చేస్తున్నారు... కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ స్వగ్రామం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కంటే బిజెపికి ఎక్కువ ఓట్లు పోలయ్యాయని.. కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ పరువు పోయిందంటూ బిఆర్ఎస్ సోషల్ మీడియా నేతలు ఆరోపించగా, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్వగ్రామం వీణవంక గ్రామంలో అందరికంటే ఎక్కువ బిఆర్ఎస్ కు ఓట్లు పోలయ్యాయంటూ%% ముందుగా బిఆర్ ఎస్ సోషల్ మీడియా నాయకులు పోస్టులు పెట్టారు. దీంతో తామేమి తక్కువ కాదంటూ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్లు అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన ఐదు నెలల్లోనే పార్లమెంటు ఎన్నికల్లో గత అసెంబ్లీ ఎన్నికల కన్నా బిఆర్ఎస్ పార్టీకి తక్కువ ఓట్లు పోలయ్యాయని సంఖ్యతో సహా రాయడం, కౌశిక్ రెడ్డి పార్లమెంటు ఎన్నికల్లో స్వగ్రామంలో పరువు నిలుపుకునేందుకు పార్టీ అగ్ర నేతలు కేసీఆర్, కేటీఆర్ లతో ప్రచారం చేయించుకుని, ఓటర్లకు డబ్బు, మద్యం పంపిణీ చేశాడని ఆరోపిస్తూ.. ఓటర్లను ప్రలోభ పెట్టి ఓట్లు వేయించుకున్నాడని బాహాటంగా ఆరోపిస్తూ సోషల్ మీడియాలో ఆరోపణలు చేస్తూ పోస్టులు చేశారు.అయితే వాస్తవానికి అసెంబ్లీ ఎన్నికల్లో ఉన్న ఓటు బ్యాంకు పార్లమెంటు ఎన్నికల వరకు నిలుపుకోకుండా బిఆర్ఎస్ నాయకులే అప్పుడు ఇప్పుడు ఓటు బ్యాంకును కాపాడుకున్న కాంగ్రెస్ పై ఎదురు దాడికి దిగడం గమనార్హం.. ఇప్పటికైనా కాంగ్రెస్, బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్లు తమ విమర్శలను మానుకొని బిజెపికి మెజార్టీ ఎలా వెల్లింది అనే దానిపై దృష్టి సారించి భవిష్యత్ కార్యాచరణ చేసుకోవడం మంచిదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు..






# జీవితంపై విరక్తితో యువకుని ఆత్మహత్య

**- చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్య - పట్టణ సీఐ వరంగంటి రవి**



**జమ్మికుంట, జూన్5(ప్రజాజ్యోతి):** చేసిన అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తితో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జమ్మికుంట మండలం వెంకటేశ్వర్లపల్లి లో చోటు చేసుకుంది..జమ్మికుంట పట్టణ సీఐ వరంగంటి రవి, మృతిని తండ్రి పొలాసాని సంపత్ రావు తెలిపిన వివరాల ప్రకారం పొలాసాని కార్తిక్ 26 సంవత్సరాలు హైదరాబాదులో టెక్ మహేంద్ర కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడని, గత ఆదివారం రోజు తిరుపతి కి పోదామని రమ్మంటే తనకు లీవ్ దొరకదు రాను మీరు పోయి రండి అని చెప్పడం తో కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి పోయామని, తిరుపతిలో ఉన్నప్పుడు తన కొడుకు ఫోన్ చేసి అత్యవసరం గా 50 వేల రూపాయలు కావాలని అడిగడని,తిరుపతి నుండి మేము రాగానే డబ్బులు సర్దుబాటు చేస్తానని చెప్పామని, బుధవారం ఉదయం సుమారు 5:30లకు పొలసాని సాగర్ రావు ఫోన్ చేసి కార్తీక్ రాత్రి ఏదో పురుగుల మందు తాగి ఇంటిముందు మంచం మీద చనిపోయి పడి ఉన్నాడని తెలిపగా ఇంటికి వచ్చాక మృతిని బావ కార్తిక్ ఫోన్ చెక్ చేయగా తనకు అప్పులు బాగా ఉన్నందున అప్పు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి పోతునట్లు అందులో ఉన్నట్లు తెలిపారు..ఇదే విషయమై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రవి తెలిపారు.

# పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులకు ఆహ్వానం

**- ఉపాధి హామీ పథకం నుండి డబ్బులు - జమ్మికుంట ఎంపీడీవో భీమేష్**



**జమ్మికుంట,జూన్5( ప్రజాజ్యోతి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద 2024-2025 సంవత్సరంలో పండ్ల తోటల పెంపకానికి అర్హులైన రైతులు దరఖాస్తులు చేసుకోవాలని జమ్మికుంట మండల ఎంపీడీవో కే భీమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు ఎస్సీ, ఎస్టీ ,చిన్న సన్నకారు రైతులు ,5 ఎకరాల లోపు ఉన్న పట్టాదారులు , మొత్తం కుటుంబ సభ్యులది కలిపి ఉపాధి జాబ్ కార్డు కలిగిన వారు, బోరు బావి కరెంట్ కలిగి ఉన్నవారు అర్హులని ఆయన తెలిపారు.

దరఖాస్తు చేసుకోవడానికి అవసరం అయిన పత్రాలు:

1)రైతు దరఖాస్తు పత్రం,
2)పట్టా పాస్బుక్ జిరాక్స్,
3)బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్,
4)ఆధార్ కార్డు జిరాక్స్,
5)ఉపాధి జాబ్ కార్డ్ జిరాక్స్,
6)పాన్ కార్డు జిరాక్స్,
7)పాస్పోర్ట్ సైజు ఫోటోలు 3,
8)గ్రామపంచాయతీ తీర్మానం

పైన తెలిపిన పత్రాలు తమ గ్రామ పంచాయతీ సెక్రెటరీ లేదా ఏఈఓ ,లేదా ఏపీఓ ఈజీఎస్ కి సమర్పించాలనీ తెలిపారు.

ఈ పండ్ల తోటలు పెంచాలి:

1, మామిడి 2, జామ 3, నిమ్మ 4, దానిమ్మ 5, సీతాఫలం
6, మునగ 7, కొబ్బరి (గట్ల వెంబడి మాత్రమే) 8, డ్రాగన్ ఫ్రూట్, (కేవలం అర్ధ ఎకరా మాత్రమే)9, సపోటా 10, ఆయిల్ ఫామ్ 11, బత్తాయి 12, అల్లనేరేడు వంటి పండ్ల తోటలు పెంచుకోవాలని తెలిపారు.

పండ్లతోటలు పెంచుకోవడానికి గుంతలు తీయుటకి మొక్కలు నాటడానికి మొక్కకు ఊత కర్ర కట్టడానికి మొక్క కొనుగోలుకు ఎరువులు వేయడానికి నెలనెలా పర్యవేక్షణ చేయుటకు ఇలా 1-3 సంవత్సరాల వరకు యజమాన్యం డబ్బులు 100% ఉపాధి హామీ పథకం నుండి ఇస్తారనీ, ఉద్యానవన శాఖ ద్వారా మైక్రో ఇరిగేషన్ ఉంటుందనీ ఆయన పేర్కొన్నారు.

# మృతిని కుటుంబానికి రైస్ బ్యాగులు అందజేత

**- భక్తితో పాటు స్నేహానికి నిలువెత్తు నిదర్శనం - అండగా నిలిచిన హనుమాన్ భక్తులు**



జమ్మికుంట, జూన్5(ప్రజా జ్యోతి): ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన పొన్నం రాజు గౌడ్ 37 సంవత్సరాలు గత కొన్ని నెలల క్రితం మరణించగా అదే గ్రామానికి చెందిన కొంతమంది హనుమాన్ భక్తులు మృతుని కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేశారు... ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు మాట్లాడుతూ పొన్నం రాజు గత కొన్ని సంవత్సరాలుగా తమతో హనుమాన్ మాల ధరించి భక్తి భావంతో ఉండేదని, ప్రతి పనిలో తమకు చేదోడు వాదోడుగా నిలుస్తూ అందరితో కలిసి ఉండేవాడని గత కొన్ని నెలల క్రితం అప్పుల బాధ తట్టుకోలేక ఉరివేసుకొని చనిపోవడం బాధాకరం అని, రాజు కి భార్యా తో పాటు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని వారికి అండగా ఉండేందుకు హనుమాన్ భక్తులు కొంత డబ్బు జమ చేసి వారికి బియ్యం అందజేశామని తెలిపారు.. భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు బలబత్తుల సురేష్, కొంరాజు తిరుపతి, రమేష్, సారంగం రాంబాబు, రాజు, కుమార్, రాములు, సంపత్, శ్రీనివాస్, రాజేందర్, కుమారస్వామి,ఇతర స్వాములు, బాల స్వాములు పాల్గొన్నారు..

## ఆసుపత్రులలో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన

**స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్**

ప్రజా జ్యోతి ప్రతినిధి పెద్దపెల్లి, జూన్ -05:



జిల్లాలోని పలు ఆసుపత్రులలో వైద్య సిబ్బందికి అగ్ని ప్రమాదాలు సంభవించ కుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు, ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని పెద్దపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్ తెలిపారు.బుధవారం పెద్దపల్లి పట్టణంలోని సాయి వంశీ, ఆర్కే హాస్పిటల్స్ నందు వైద్యులకు, వైద్య సిబ్బందికి ఎలక్ట్రికల్ ఫైర్స్ సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫైర్ సేఫ్టీ సిస్టమ్, ఎమర్జెన్సీ డోర్ కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ఆసుపత్రులలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రోగులను రక్షించే విధానం వైద్య సిబ్బందికి వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ మాన్ ఎండి. ప్రవీణ్ కుమార్, హోం గార్డు ఎండి. అజ్జు, పాల్గొన్నారు.

## భీరన్న పట్నాలలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ జూన్ 5 (ప్రజాజ్యోతి)



సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో బుధవారం శ్రీ బీరన్న పట్నాల మహోత్సవాలలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ కుర్మ సంఘం ఆరాధ్య దైవమైన శ్రీ బీరన్న ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పులి అనూష కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాధార్ హోమ్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం




**జమ్మికుంట, జూన్5( ప్రజాజ్యోతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె వెంకటేష్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని స్వాధార్ హోమ్ లో మొక్కలను నాటారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు కార్బన్ డై యాక్సైడ్ ను గ్రహించి మన జీవితానికి కావలసిన ఆక్సిజన్ ని అందిస్తాయని ప్రతి మనిషి ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించాలని, వృక్షో రక్షిత రక్షితః వృక్షాలను మనం రక్షిస్తే మనల్ని వృక్షాలు రక్షిస్తాయని ఈ సందర్భంగా తెలిపారు.. ఇప్పుడు వాతావరణం లో వస్తున్న మార్పులకి మనము వృక్షాలని నిర్లక్ష్యం చేయడమే కారణమని తెలిపారు..ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి తో పాటు లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, స్వాధార్ హోమ్ నిర్వాహకులు పాల్గొన్నారు..

## ఘనంగా మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు



సుల్తానాబాద్ జూన్ 5 (ప్రజాజ్యోతి) ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ జన్మదిన సందర్భంగా బుధవారం సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల గౌడ్ సంఘం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఏరుకొండ రమేష్ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాజకీయంలో మరిన్ని ఉన్నత పదవుల ను ఆశించాలని కోరారు ఈ కార్యక్రమంలో బండి మల్లికార్జున్ తో పాటు గౌడ సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు

## బాబ్లీ ప్రాజెక్టు కేసులో విచారణకు హాజరైన ఎమ్మెల్యేలు



సుల్తానాబాద్ జూన్ 5 (ప్రజాజ్యోతి) మహారాష్ట్రలోని బిలోలి స్టేషన్ కోర్టులో బాబ్లీ కేస్ విషయంపై బుధవారం విచారణకు హాజరైన ఎమ్మెల్యే విజయ రమణారావు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై బాబ్లీ ప్రాజెక్టు నిర్మించి నీళ్లు రాకుండా చేయడంతో 2010 సంవత్సరంలో అప్పటి ఉమ్మడి కరీంనగర్ ఎమ్మెల్యేలు అందరం కలిసి ఆందోళనకు దిగడం జరిగిందని అన్ని బాబ్లీ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసే వరకు కదలకుండా మేమందరం ఉండడంతో మహారాష్ట్ర పోలీసులు మాపై ఇలాంటి ఛార్జ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఆ కేసు విచారణలో భాగంగా ఏళ్ల తరబడి మా వాదనలు వినిపించడం జరుగుతుందని అని అన్నారు ఇలాంటి కేసులు తమపై ఎన్ని మోపిన ప్రజల కొరకు నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు

## ప్రతి పౌరుడు మొక్కలు నాటాలి

**మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**



ప్రజజ్యోతి ప్రతినిధి పెద్దపల్లి జున్ 05 ప్రతిఒక్క పౌరుడు విధిగా మొక్కలు నాటలి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని కిషన్ బాగ్ లో మున్సిపల్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రానున్న భావితరాలకు మనం ఇచ్చే మంచి బహుమతి చెట్లను పెంచడమేనని అన్నారు అందుకోసం ప్రతిపౌరుడు తమ యొక్క పుట్టినరోజు కానీ మరి ఇతరత్రా సందర్భల్లో మొక్కలను వారి గుర్తుగా నాటలన్నారు అనంతరం మున్సిపల్ సిబ్బందిచే మొక్కలు నాటే ప్రతిజ్ఞ చేయించారు ఈకార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్ జూనియర్ అసిస్టెంట్లు సురేందర్, రమాకాంత్ సానిటరీ ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి,పులిపాక రాజు వునుకొండ మధు తదితరులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# రికార్డ్ బ్రేక్ చేసిన ఎంపీ బండి సంజయ్

**- వరుసగా రెండోసారి పార్లమెంట్ కి ఎన్నిక**

**- టపాసులు కాల్చి,స్వీట్లు పంపిణీ - మట్ట పవన్ రెడ్డి బిజెపి నాయకులు**



**జమ్మికుంట, జూన్5(ప్రజాజ్యోతి):** కరీంనగర్ పార్లమెంటు బీజేపీ ఎంపీ బండి సంజయ్ గత రికార్డులను బ్రేక్ చేసి అధిక మెజార్టీ తో గెలిచి సరికొత్త రికార్డు సృష్టించారని బీజేపీ సీనియర్ యువ నాయకులు మట్ట పవన్ రెడ్డి అన్నారు. ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామంలో బీజేపీ సీనియర్ యువ నాయకు లు మట్ట పవన్ రెడ్డి ఆధ్వర్యంలో డప్పు సప్పులతో గ్రామంలో తిరుగుతూ టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు..ఈ సందర్భంగా మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో ఇప్పటి వరకు గెలిచిన వారిలో అత్యధిక ఓట్లతో 2లక్షల25వేల 209 ఓట్లతో గెలిచి ఎంపీగా బండి సంజయ్ సరికొత్త రికార్డు నమోదు చేసారని కొనియాడారు. గతంలో ఇక్కడ 2014లో బిఆర్ఎస్ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ 2లక్షల5వేల 7 ఓట్ల మెజారిటీతో గెలు పొందారు. 2006లో జరిగిన ఉప ఎన్నికలో కేసీఆర్ 2లక్షల1వేల582 ఓట్ల ఆధిక్యతను అందుకోగా రెండు రికార్డ్స్ బ్రేక్ చేశారని అన్నారు.ఎంపీ బండి సంజయ్ కరీంనగర్ నగరపాలక సంస్థలో కార్పొరేటర్ తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి వరుసగా రొండోసారి పార్లమెంటులో అడుగుపెట్ట డాన్ని ఒక భారతీయ జనతా పార్టీ నికార్సైన కార్యకర్తగా గర్విస్తున్నాం అని తెలిపారు. సంజయ్ గెలుపు కోసం కనగర్తి గ్రామం నుండి మంచి మెజార్టీ ఇచ్చిన ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి,బండి రాజు, రామంచా సంపత్, దురిషెట్టి ఓంకార్, ఈరబోయిన సతీశ్,మట్ట సుధాకర్ రెడ్డి,దేవునూరి కిరణ్, వట్టెపల్లి శరత్ చంద్ర,కంచం రాజయ్య,బండి ఐలయ్య, భాస్కర్, పోలూ సంపత్,సప్పిడి సతీశ్,జీడి మహేందర్, వేముల అశోక్,రాజు తదితరులు పాల్గొన్నారు.


# పర్యావరణ పరిరక్షణ పై అవగాహన సదస్సు






**జమ్మికుంట,జూన్5( ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు రెవెన్యూ పరిధిలోని ఎర్రగుట్ట సమీపంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ - ఇండియా వారి నవక్రాంతి ఉత్పత్తిదారుల సౌజన్యం తోని భారత సుస్థిర యాజమాన్య పథకం, యస్.యల్.ఎం ప్రాజెక్టు ద్వారా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సీడ్ బాల్ వేసే కార్యక్రమం, సెక్రిగేషన్ షెడ్ కి వానపాములు,వేస్ట్ డి కంపోజర్,ట్రైకోడెర్మ ని అందజేసి వారికి అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా బీసీఐ మేనేజర్లు మహేందర్,సాయి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ చెట్లు నరకడం, రసాయన ఎరువులు విచక్షణ రహితంగా వాడడం, పంట అవశేషాలను కాల్చడం వంటి చర్యల వలన వాతావరణం లో గ్రీన్ హౌస్ గ్యాస్ ల మోతాదు పెరగటం వలన వాతావరణ మార్పులు సంభవిస్తున్నాయని అన్నారు.. ఈ పరిస్థితుల్ని అరికట్టేందుకు రిజనరేటివ్ అగ్రికల్చర్ పద్దతులు అయిన చెట్లను నాటడం, సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలని, జీవామృతం లేదా వేస్ట్ డి కంపోసర్ వినియోగించి నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ, కొయ్యకాళ్ళని నెలలో కుళ్ళింపచేస్తు పర్యావరణాన్ని కాపాడాలి అని, తమకి గత 3 సంవత్సరాలుగా సహకరిస్తున్న మ్రరివానిపల్లి, సిరిసేడు గ్రామ పంచాయితీ సర్పంచ్ లకు, పంచాయతీ సెక్రెటరీలకి, ఇతర సిబ్బంది కి ధన్యవాదాలు తెలిపారు. సిరిసేడు పంచాయతీ సెక్రెటరీ అంకూస్ మాట్లాడుతూ డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ వారి బీసీఐ, యస్. యల్ .ఎం ప్రాజెక్ట్ సిరిసేడు, మ్రరివానిపల్లి గ్రామ పంచాయతీ లు పరస్పర సహకారంతో వాతావరణాన్ని, జీవవైవిద్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్నామని అన్నారు..ఈ కార్యక్రమంలో మ్రరివానిపల్లి మాజీ సర్పంచ్ రాజిరెడ్డి,అసిస్టెంట్ మేనేజర్ మల్లెష్, బీసీఐ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు..

## అనారోగ్యంతో డిగ్రీ కళాశాల అధ్యాపకుడి మృతి



**జమ్మికుంట,జూన్5 (ప్రజాజ్యోతి):** విద్యార్థులకు విద్యాబోధనే వృత్తిగా భావించి గత 10 సంవత్సరాలుగా హుజురాబాద్ పట్టణంలోని వివిధ ప్రవేటు పాఠశాలలో, జూనియర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకునిగా పనిచేస్తున్న గాజుల రఘు గత రెండు నెలల క్రితం అనారోగ్యం బారిన పడి హైదరాబాదులోని బసవతారకం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మరణించాడు... రఘుకు భార్య, రెండు సంవత్సరముల కొడుకు, ఒక సంవత్సరం కూతురు ఉన్నారు. ప్రస్తుతం సింగపూర్ లోని వీ .ఎస్ .ఆర్. డిగ్రీ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా పనిచేస్తున్న రఘు మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు,వి. ఎస్ .ఆర్. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్: వి. వి.ఎన్. హనుమ కుమార్ అధ్యాపకులు రఘు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సక్సెస్ ఫుల్ గా గ్రూప్-1...(మొదటిపేజీ తరువాయి)

మూసివేస్తారని చెప్పారు. ఉదయం 10:30 గంటల నుంచి ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ప్రైవేటు కళాశాలల పరీక్ష కేంద్రాల్లో అనవసరమైన వ్యక్తులు పరీక్ష రోజున ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పకడ్బందీగా విధులు నిర్వర్తించా లని పేర్కొన్నారు. ఏ చిన్న తప్పు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష పూర్తయిన తర్వాత ఓఎంఆర్ షీట్లు, హాజరైన అభ్యర్థుల సంఖ్య తేడా రాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. పరీక్షకు రెండు రోజుల ముందే సెంటర్ల దగ్గర ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మొబైల్ ఫోన్లతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రాల్లో అనుమతి లేదని తెలిపారు. నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పరీక్ష ప్రశాంతంగా సాగేలా ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని తెలిపారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత కేంద్రాల్లోకి అనుమతించా లని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు సరిగా పని చేస్తున్నాయో లేదో ఒకరోజు ముందే చూసుకో వాలని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు కేంద్రాల్లో కనిపిస్తే క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించారు. అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అభ్యర్థుల సిట్టింగ్ ఆరేంజ్మెంట్లు పక్కాగా నిర్వహించాలని, ఇబ్బంది లు పడకుండా చూడాలని పేర్కొన్నారు...ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ డీ శ్రీలక్ష్మి, కొండగట్టు జేఎన్టీయూ ప్రొఫెసర్ బీ సతీష్ కుమార్, కలెక్టరేట్ సూపరిండెంట్ కాళీ చరణ్, పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లు అబ్జర్వర్లు పాల్గొన్నారు..

# పేదింటిలో మెరిసిన విద్యా కుసుమం

## - నీట్ లో 561 మార్కులు - అభినందించిన పోలీస్ ఉన్నత అధికారులు



**జమ్మికుంట, జూన్5(ప్రజాజ్యోతి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట గ్రామానికి చెందిన హెూంగార్డు షేక్ గౌస్ కూతురు షేక్ ఉమ్రా మంగళవారం ప్రకటించిన నీట్ ఫలితాలలో 561 మార్కులు సాధించింది...ఆబాది జమ్మికుంట లోని నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ గౌస్ సాజిదా సుల్తానా లకు ముగ్గురు పిల్లలు. చిన్నప్పటినుండి చదువులో విశేష ప్రతిభ ఉండడంతో తల్లిదండ్రులు పేదరికం సైతం లెక్కచేయకుండా ఉన్నత చదువులు చదివించారు. పెద్ద కూతురు షేక్ హుజ్ర నీట్ లో అత్యుత్తమ ర్యాంకు సాధించి ప్రస్తుతం ఎంబిబిఎస్ ఫైనల్ ఇయర్ కాకతీయ మెడికల్ కాలేజీలో చదువుతుంది. అక్కను ఆదర్శంగా తీసుకొని తాను కూడా డాక్టర్ కావాలన్నా ఉద్దేశంతో కష్టపడి చదివి షేక్ ఉమ్రా నీట్ పరీక్షా ఫలితాలలో 561 మార్కులు సాధించింది. పోలీస్ హెూమ్ గార్డ్ గా విధులు నిర్వహిస్తూ చాలీచాలని జీతంతో ఇబ్బంది పడుతున్న పిల్లలను ఉన్నతంగా చదివించాలన్న ఉద్దేశంతో పేదరికాన్ని సైతం లెక్కచేయకుండా చదివించడంతో ఆ కూతుళ్లు తల్లిదండ్రుల కలలను సహకారం చేశారు. పోలీస్ ఉన్నత అధికారులు గౌస్ కుటుంబ సభ్యులను, అత్యుత్తమ ర్యాంకు సాధించిన షేక్ ఉమ్రా ను ఘనంగా సన్మానించారు

# కష్టాల నౌకరీ

**కృష్ణకాలనీ, మే 28:** గ్రామ పంచా యతీల నిర్వహణ కష్టతరంగా మారింది. జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగియడంతో ఫిబ్ర వరి 1 నుంచి ప్రత్యేకాధికారుల పాలనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గెజిటెడ్ స్థాయి అధికారులను స్పెషలాఫీస్లుగా నియమించింది. ఒక్కొక్కరికి రెండ్రెం డు జీపీల బాధ్యతలు సైతం కట్టబెట్టింది. అయితే.. అన్నీ తమై పంచాయతీల నిర్వహణ చూసుకోవాల్సిన ప్రత్యేకాధికారులు పలువురు చుట్టపుచూపుగా వచ్చిపోతూ పరిపాలన వ్యవహారాలను పట్టించుకోవ డం లేదనే విమర్శలు వస్తున్నాయి. దీంతో దాని ప్రభా వం గ్రామ కార్యదర్శులపై పడుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్పెషలాఫీసర్లు కొందరు పట్టించు కోకపోవడంతో పంచాయతీ కార్యకలాపాల అత్యధిక భారం ఈ సెక్రటరీలపై పడుతోందని తెలుస్తోంది.గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన అమలుల్లోకి వచ్చిన నాటి నుంచి పల్లెల్లో సమస్యలు దర్శనమిస్తున్నాయి. సర్పంచ్లకు ఉండే బాధ్యతలు ప్రత్యేకాధికారులకు ఇవ్వడంతో క్షేత్రస్థాయిలో పర్యవే క్షణ లోపించిందనే విమర్శలు వస్తున్నాయి. పంచాయ తీ కార్యదర్శులు, ఎంపీవో, ఎంపీడీవో, మండల ప్రత్యేకాధికారులు కలిసి ప్రతి 15 రోజులకు లేదా నెలకోసారైనా గ్రామ సభలు నిర్వహించాల్సి ఉంది. కానీ, అలాంటి పరిస్థితులేమీ గ్రామ పంచాయతీల్లో కానరావడం లేదు. అయితే.. ప్రత్యేకాధికారులుగా నియమితులైన వారికి కూడా కష్టాలు తప్పడం లేదని తెలుస్తోంది. ఇప్పటికే తాము నిర్వహిస్తున్న శాఖల బాధ్యతలతోపాటు పంచాయతీల్లో ప్రత్యేక అధికారి బాధ్యతలు సైతం చూసుకోవాల్సి వస్తుండటంతో రెండింటికీ న్యాయం చేయలేకపోతున్నారనే అభిప్రా యం కూడా ఉంది.

**241 జీపీలు.. 131 మంది ప్రత్యేకాధికారులు**

జయశంకర్ భూపా లపల్లి జిల్లా వ్యాప్తంగా 11 మండలాలు ఉన్నా యి. వీటిల్లో 241 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలన అమల్లోకి రాగా జిల్లాకు 131 మంది ప్రత్యేకాధికారులను నియమిం చారు. కొందరికి ఒక్క జీపీ, మరికొందరికి రెండేసి జీపీల బా?ధ్యతలు అప్పగించారు. ఇలా 241 జీపీలకు 131 మంది అధికారులను నియమించారు. అయితే.. వీరిలో చాలా మంది పల్లె పాలనపై దృష్టి సారించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. వారానికి ఒకసారైనా ఆయా జీపీని సందర్శించాల్సిన అధికారులు నెలలు గడిచినా కన్నెత్తి చూడటం లేదని తెలుస్తోంది.

పల్లెల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే పంచాయతీ కార్యదర్శులకు ఈ ప్రత్యేక పాలనతో ఇబ్బం దులు తప్పడం లేదు. ప్రత్యేకాధి కారులు అలా వచ్చి.. ఇలా వెళ్తారనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో జీపీల్లో ఆయా పనుల్లో కార్యదర్శులే తలమునకలవుతున్నారు. మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల కావాల్సిన ఆర్థిక సంఘం నిధులు నాలుగు నెలలుగా విడుదల కాకపో వడంతో పనులు చేపట్టలేక సతమతం కావాల్సి వస్తోం ది. అసలే వేసవికాలం కావడంతో ప్రజలకు తాగునీ టిని అందించేందుకు తంటాలు తప్పడం లేదు. పైపు లైన్ లీకేజీలు సరిచేయడం, కొత్త పైపులైన్లు వేయడం, బోర్ల రిపేరు చేయించడంతోపాటు ట్రాక్టర్ల డీజిల్ ఇతరత్రా ఖర్చులు, పారిశు ధ్య నిర్వహణ ఇలా.. కార్య దర్శులకు తలకు మించిన భారమవుతోంది. కొన్ని జీపీల్లో తప్పని పరిస్థితుల్లో ఎంబీ రికార్డులు నమోదు చేస్తూ సొంతంగా ఖర్చు భరిస్తూ కాలం వెళ్లదీస్తున్నామని పలువురు కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ చౌడేశ్వరి మాతా ఆలయంలో ప్రత్యేక పూజలు



**రుద్రూర్, జూన్ 5 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి మాతా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. వైశాఖ మాసంలో నెల రోజుల పాటు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఫలహారాలు చేశారు. పూర్ణాహుతిలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, నైవేద్యం సమర్పణ, రాత్రి పట్టు మహోత్సవం, గురువారం ఉదయం గ్రామంలో ప్రధాన వీధుల గుండా అమ్మవారి శోభాయాత్ర నిర్వహిస్తారు. అనంతరం ఆలయంలో దేవి కల్యాణం, అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో దేవాంగ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరి అనాధ పిల్లల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు



**కోటగిరి, జూన్ 5, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలోని అమ్మ అనాధ ఆశ్రమం పిల్లల మధ్య రాంపూర్ గ్రామానికి చెందిన సురేష్ గౌడ్, సుశీల దంపతుల కుమార్తె మానస 22వ సంవత్సర పుట్టినరోజు వేడుకలను అమ్మ అనాధ ఆశ్రమం పిల్లల మధ్య బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అనాధ పిల్లల మధ్య మానస కేక్ కట్ చేసి స్వీట్లను పండ్లను పంపిణీ చేశారు ఆశ్రమంలో ఉన్న పిల్లలందరికీ అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్, సరూప, రమేష్ గౌడ్, కృష్ణవేణి, సుశీల, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పనికి తగిన వేతనం పడేలా పనిచేయాలి

### ఫోటో మాస్టర్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 05 :** ఉపాధి హామీ పనులు నిర్వహించే కూలీలు పనికి తగిన వేతనం పడాలి అంటే పనిని చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. బుధవారం రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామ చెరువులో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. మాస్టర్లలో తప్పులు లేకుండా, పనిచేసిన వారి వివరాల ప్రకారమే కూలీ డబ్బులు పడే విధంగా చూడాలని క్షేత్ర సహాయకులకు ఆదేశించారు. ఉపాధి కూలీల డబ్బులు పనిచేసిన దానికి సరిపడే విధంగా వివరాలను సేకరించి, కూలీ డబ్బులు వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ,టెక్నికల్ అసిస్టెంట్, క్షేత్ర సహాయకుడు ఉపాధి హామీ కూలీలు తదితరులు ఉన్నారు.

## పీఎంపీ చికిత్స కేంద్రాల తనిఖీ



**మాక్లూర్,(ప్రజాజ్యోతి,జూన్ 05:** ఆలూరు మండలం కల్లెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి గ్రామాలలో గల ఆర్ఎంపీ, పీఎంపీ ప్రథమ చికిత్స కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఆరోగ్య విస్తీర్ణ అధికారి ప్రవీణ్ రెడ్డి అధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పీఎంపీల సర్టిఫికెట్ లను మరియు ఆధార్ కార్డ్,ఫోటోలను సేకరించి పై అధికారులకు పంపించడం జరిగిందని ఆరోగ్య విస్తరణ అధికారి ప్రవీణ్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సిస్టర్లు,ఆశకార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు.